# మా మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్

- సుదర్శన్‌రెడ్డి నీళ్ల మంత్రిగా పనిచేసినా రైతులకు సాగునీటి బాధలు తప్పలేదు
- రాహుల్‌గాంధీ కాదు.. ఎలక్షన్ గాంధీ
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత


బోధన్ ఎమ్మెల్యే షకీల్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

బోధన్/శక్కర్‌నగర్, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చూసి బీజేపీ, కాంగ్రెస్‌కు మైండ్ బ్లాంక్ అయ్యిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పటిష్టతను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నారని, అందుకే మొన్న ప్రధాని మోదీ, ఇప్పుడు రాహుల్‌గాంధీ వస్తున్నారని అన్నారు. అందరికీ స్వాగతం చెబుతున్నామని, టూరిస్టులుగా వచ్చి తిరిగివెళ్లండి.. తప్ప ఇక్కడి సహృద్భావ వాతావరణాన్ని మాత్రం చెడగొట్టకండి అని హితవు పలికారు. పట్టణంలోని షఫీ చమన్ వద్ద బుధవారం విలేకరులు, బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే షకీల్‌తో కలిసి కవిత మాట్లాడారు. 'రాహుల్ గాంధీ కాదు.. ఆయన ఎలక్షన్ గాంధీ.. ఎన్నికలప్పుడు వచ్చి ఏదో నాలుగు ముచ్చట్లు చెప్పి.. దాంతో నాలుగు ఓట్లు వస్తాయని అనాలోచితమైన చర్య..' అంటూ కాంగ్రెస్ అగ్రనేత తీరును ఎద్దేవా చేశారు. బోధన్ నియోజకవర్గంలో పెద్ద నాయకుడిగా చెప్పుకునే సుదర్శన్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రిగా పనిచేసినప్పటికీ రైతులు సాగునీటి కోసం ఎన్నో కష్టాలు పడ్డారని గుర్తుచేశారు. 2014 తర్వాత చెరువులు, కుంటలు, డిస్ట్రిబ్యూటరీ కాలువలను బాగు చేసుకొని రైతులకు నీళ్లు అందిస్తున్నామన్నా రు. బోధన్ ఎమ్మెల్యే షకీల్‌తోపాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు కాలువల వెంట తిరుగుతూ రైతులకు సాగునీరు అందించేందుకు కృషిచేశారన్నారు. జిల్లాలో సాగు విస్తీర్ణం రెట్టింపు అయ్యిందన్నారు. ఒక్క బోధన్‌లోనే 53వేల మందికి రైతుబంధు వస్తున్నదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును మూడున్నరేండ్లలో పూర్తిచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు.

**బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

బోధన్ పట్టణంలోని 31వ వార్డుకు చెందిన పలువురు యువకులు స్థానిక ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్సీ కవిత గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బోధన్ పట్టణానికి చెందిన ముస్తాఖ్, ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు గురజాల రాంరెడ్డితోపాటు కాంగ్రెస్ నుంచి యు వకులు బీఆర్ఎస్‌లోచేరారు. మూడురోజులక్రితం పట్టణానికి చెందిన షేక్ జావేద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలిసి కాంగ్రెస్‌లోకి వెళ్లగా, తిరిగి ఆయన బీఆర్ఎస్‌లోకి వచ్చారు. కార్యక్రమంలో ఆయేషా ఫాతిమా, మున్సిపల్ వైస్ చైర్మన్ సోహైల్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, నాయకుడు బుద్దె రాజేశ్వర్‌పాల్గొన్నారు.

# స్పీకర్ పోచారానికి పెరుగుతున్న మద్దతు

## కులసంఘాల ఏకగ్రీవ తీర్మానం


స్పీకర్‌కు ఏకగ్రీవ తీర్మాన కాపీని అందజేస్తున్న నాయీబ్రాహ్మణులు

బాన్సువాడ, అక్టోబర్ 18 : బాన్సువాడ శాసనసభా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు జోరందుకుంటున్నాయి. చందూర్ మండల కేంద్రంలోని కమ్మ సంఘానికి చెందిన 70 కుటుంబాలు, నాయీబ్రాహ్మణ సంఘానికి చెందిన 50 కుటుంబాల సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని స్పీకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. బాన్సువాడలో బుధవారం స్పీకర్‌ను కలిసి ఏకగ్రీవ తీర్మాన కాపీని అందజేశారు. పోచారం శ్రీనివాసరెడ్డికి మరోసారి పోటీ చేసే అవకాశం కల్పించినసీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ఆ రెండు పార్టీలకు ఓటేస్తే అధోగతే..

- కాంగ్రెస్‌ది అవినీతి, బీజేపీది దుర్నీతి
- అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్‌కు రెండు కండ్లు
- సబ్బండ వర్గాలు కారు,సారు, కేసీఆర్ వెంటే..
- ప్రజా ఆశీర్వాద యాత్రలో జీవన్‌రెడ్డి


వంజరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

మాక్లూర్/ఆర్మూర్, అక్టోబర్ 18 : అధికారం ముసుగులో ప్రజాధనాన్ని కొల్లగొట్టడమే కాంగ్రెస్ సిద్ధాంతమని.. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే బీజేపీ సిద్ధాంతమని ఆర్మూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు ఓటేస్తే మళ్లీ తెలంగాణ అధోగతి పాలు కావడం తథ్యమని, కాంగ్రెస్ బలం కర్ణాటక నుంచి వస్తున్న నోట్లు, బీఆర్ఎస్ బలం తెలంగాణ ఓట్లు అని వ్యాఖ్యానించారు. 'నమస్తే నవనాథపురం'లో భాగంగా మాక్లూర్ మండలం చిక్లీ, ఆర్మూర్ మండలం డీకంపల్లి గ్రామాల్లో 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. సకలజనుల గుండెల నిండా గులాబీ జెండా కొలువై ఉందన్నారు. ఈ ఎన్నికల్లోనూ జెట్ స్పీడ్‌తో 'కారు' దూసుకెళ్తుందన్నారు. హ్యాట్రిక్ విజయంతో బీఆర్ఎస్ సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం.. కేసీఆర్‌కు రెండు కండ్లు, కేసీఆర్ దార్శనికతతో ఆర్మూర్ నియోజకవర్గానికి మహర్దశ పట్టిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, సర్పంచులు ప్రమీల, బీఆర్ఎస్ నాయకులు హరిచర ణ్, రవి, వెంకట్‌గౌడ్, భూమన్న, రంజిత్, విండో చైర్మ న్ శ్రీనివాస్ గౌడ్, రంజిత్, శ్రీకాంత్, షబ్బీర్, ఎర్రన్న పాల్గొన్నారు.

**వంజరి కులస్తుల అభివృద్ధికి కృషి**

వంజరి కులస్తుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అడవి మామిడిపల్లిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. వంజరి ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.కోటి నిధులు, 2 ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వంజరి సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మేళనంలో ఆశన్నగారి రజితారెడ్డి, వంజరి కులస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాలేరు నరేశ్, జిల్లా అధ్యక్షుడు బోనేకర్ భూమయ్య, ప్రధాన కార్యదర్శి గంగోనే మల్లేశ్, జిల్లా కోశాధికారి నర్సయ్య, కాలేరు రామోజీ, గోవర్ధన్, గంగోనే సంతోష్, సుభాష్, రాజు, చిన్నరమేశ్, శ్రీనివాస్, భూమయ్య పాల్గొన్నారు.



నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ మూడోసారి బీ ఫామ్‌ను అందజేయడంతో బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరిపై స్వామివారి దివ్యాశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, పార్టీ నాయకులు అరవింద్, నిశిత కళాశాల చైర్మన్ వినయ్ ఉన్నారు.

–డిచ్‌పల్లి, అక్టోబర్ 18 :

# రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం

## క్రిస్టియన్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా


ఎమ్మెల్యే గణేశ్ గుప్తాను సన్మానిస్తున్న క్రిస్టియన్లు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 18 : రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం లభిస్తున్నదని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నిజామాబాద్ నగరంలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో చేసి చూపామన్నారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తున్నామన్నారు. కులమతాలకతీతంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. యువత భవిష్యత్తు కోసం ఐటీహబ్, న్యాక్ భవనాన్ని నిర్మించుకున్నామన్నారు. సీఎస్ఐ చర్చికి రూ. 4కోట్లు, క్రిస్టియన్ శ్మశాన వాటికకు రూ. కోటి మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో మేయర్ నీతూకిరణ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే సాగర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు

వేల్పూర్, అక్టోబర్ 18 : కేసీఆర్ జనరంజక పాలన.. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై సర్పంచ్ తండా ఉపసర్పంచ్ గుగులోత్ గణపతి, వార్డు మెంబర్ బుక్య మంగీలాల్, రూప్లాతండా వార్డు మెంబర్ బుక్యా శర్మాజీ, బుక్య జవహర్‌లాల్ బుధవారం కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వేముల ఆదేశాల మేరకు క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రుద్రంగి మండల అధ్యక్షుడు తిరుపతి, రాజారాం, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, సొసైటీ వైస్‌చైర్మన్ అంబర్‌సింగ్, భూమయ్య నాయక్, సర్పంచులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న రాజేశ్వర్‌రావు

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

CHANGE OF NAME

★I, VELMAL VIJAY KUMAR, R/o. H.No. 1-57/4, Jankampet, Yedapally, Nizamabad District, TS, have Changed My Name as VELMALA VIJAY KUMAR, S/o. Velmala Anjaneyulu.
NT-320704

CHANGE OF NAME

★I, VELMAL ANJAIAH, R/o. H.No. 1-57/4, Jankampet, Yedapally, Nizamabad District, TS, have Changed My Name as VELMALA ANJANEYULU.
NT-320704

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును

WANTED
Telemarketing Representative
Company: Med Axis Abroad Educational Service
Salary 10000/- to 15000/-, Bonuses Based on lead turn overs
Call/ Message ur Resume
91828 89004

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.